# బీఆర్ఎస్ Vs కాంగ్రెస్

- మొరుమూరు పంచాయతీలో
- ద్వైపాక్షిక పోరు
- ఇరుపార్టీల నుండి బలపరిచిన అభ్యర్ధుల నామినేషన్
- ఒకే గ్రామం,సొంత వారితోనే పోటీ
- మండల వ్యాప్తంగా ఇప్పటికీ 85 సర్పంచ్ నామినేషన్లు
- 373 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు చేశారు




**వాజేడు,డిసెంబర్ 6,(డిడి9 వార్త):** ఎన్నికల వస్తున్నాయంటే తన మన బేదాలేమి ఉండవు,అన్నతమ్ములైన అక్క చెల్లెలైన పోటీ అంటే పోటీనే పార్టీలు అంతే అలానే ఉంటాయి గెలుపు ఓటములు సహజం కానీ ఒక్కోసారి ఎన్నికల వేడి ఆ కుటుంబాలకి తగిలి ఒకరిని ఒకరు మాట్లాడకుండా బద్ద శత్రువులను కూడా చేస్తుంది ఎలక్షన్ ఐదు సంవత్సరాలే కానీ ఆ ఎన్నిక పెట్టిన మంట జీవితాంతం వెలుగుతూనే ఉంటుంది ఒకరిని ఒకరు దూరం పెట్టుకోవాల్సి వస్తూనే ఉంటుంది.వాజేడు మండల పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లు భారీగా స్వీకరించబడ్డాయి. డిసెంబర్ 5తో ముగిసిన నామినేషన్ స్వీకరణ ప్రకారం 85 సర్పంచ్ లు 373 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలయ్యాయి. మండలంలో చాలా వరకు ద్వైపాక్షిక పోరు బిఆర్ఎస్ vs కాంగ్రెస్ మధ్యనే పోటీ నెలకొనేలా కనిపిస్తోంది. మొరుమూరు మేజర్ పంచాయితీ లో కూడా ద్వైపాక్షిక పోటీ కాంగ్రెస్ vs బి ఆర్ ఎస్ మధ్యనే నెలకొంటుంది ఒకే గ్రామానికి చెందిన సొంత వారితోనే పోటీ ఏర్పడింది. మొరుమూరు గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈసారి రాజకీయ రంగు మరింత గాఢమైంది. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ నుండి బలపరిచిన అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామం మొత్తం ఎన్నికల వేడిలో మునిగిపోయింది. ఈసారి పోరు పూర్తిగా ద్వైపాక్షికంగా మారింది. మూడో శక్తి పెద్దగా కనిపించకపోవడంతో గ్రామంలోని ఓటర్ల దృష్టి మొత్తం ఈ రెండు పార్టీలపైనే నిలిచింది.

### బిఆర్ఎస్ తరపున సర్పంచ్ అభ్యర్థి ఉయిక నాగమణి ,వార్డు మెంబర్ల నామినేషన్

బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉయిక నాగమణి,ఆ పార్టీ సీనియకులు బత్తుల శ్రీనివాసరావు సమక్షంలో ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, క్యాడర్, స్థానిక మహిళలు, యువత భారీగా చేరడంతో నామినేషన్ ర్యాలీ శక్తివంతంగా సాగింది. వార్డు సభ్యులుగా కోరం శ్రీదేవి, కురసం రాదా, కాంతి విజయ్, కురసం మహాలక్ష్మి, ఊయికా ప్రసాద్,సోనప రాజేశ్, సురిటి హరిత, ఇరప వసంత, కోరం రామలక్ష్మి మరియు ఇరప మంజుల నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూసం నరేష్ కుమార్, పాయం శంకర్ దయాళ్, రాంబాబు, మణికుమార్, భాను ప్రకాష్ ప్రసాద్, కృష్ణ, వినోద్, వెంకటేశ్, సమ్మయ్య, వేణు, యోగేష్, మధు, అనిల్ కుమార్, మురళీ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

### కాంగ్రెస్ తరపున సర్పంచ్ అభ్యర్థి సుభద్ర &వార్డు మెంబర్స్ నామినేషన్

కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి సుభద్ర నామినేషన్ పత్రాలను సమర్పించారు. పార్టీ నాయకుల సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. వార్డు సభ్యులుగా బడే బోయిన ఆశ్విని,తెల్లం దివ్య,కూర్సం శేఖర్,కోర్సా మమత,కుంజు సుజాత,చిక్కుడు మల్లేశ్ ,మడే ఆదిలక్ష్మి,గట్టు పల్లి నాగమణి,మడకం అనిల్ ,యలం నరేందర్ కాంగ్రెస్ నాయకులు మల్లే దుర్గ, చిక్కుడు వెంకటేశ్వర్లూ, మడకం తిరుపతి, చిచ్చడి రాఘవులు,పూసురు నాగేశ్వరరావు, నక్కం ముత్యాలరావు, సదనపల్లి సుధీర్, పాసుల లక్ష్మణ్, తాటి శరత్, రవీందర్, పాల్ గోన్నరు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తోనే భద్రాద్రి అభివృద్ధి సాధ్యం

- పూనెం కృష్ణకు పట్టం కట్టండి
- ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న-
- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

**భద్రాచలం, డిసెంబర్ 5 (డీడీ9 వార్త):** భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. సర్పంచ్ అభ్యర్థి పూనెం కృష్ణ దొర విజయం కోసం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య స్వయంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు.

### అభివృద్ధి కాంగ్రెస్ తోనే అభివృద్ధి...

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున, భద్రాచలం సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నాయకులు స్పష్టం చేశారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిని, అలాగే వార్డు అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలో భద్రాచలం అభివృద్ధి శూన్యమని ఎద్దేవ చేస్తూ, ఆ పార్టీ ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని వారు ఉద్ఘాటించారు.

### ఒక్క అవకాశం ఇవ్వండి...

సర్పంచ్ అభ్యర్థి పూనెం కృష్ణ దొర మాట్లాడుతూ, గతంలో వార్డు మెంబర్‌గా పనిచేసిన అనుభవం తనకు ఉందని తెలిపారు. భద్రాచలంలోని 20 వార్డులలో ఉన్న సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. "ఈ పంచాయతీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి, నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. భద్రాచలం అభివృద్ధి చేసి చూపిస్తా," అని ఓటర్లను వేడుకున్నారు. భద్రాచలం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ప్రచారం చేస్తున్న సమయంలో ఇందిర మార్కెట్లో ఉన్న మసీదు ముందు ఉన్న యాచకులకు ఆహార ప్యాకెట్ లను అందజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బుడగం శ్రీనివాస్, సరేళ్ళ నరేష్, కాంగ్రెస్ యూత్ నాయకులు గాడి విజయ్, ప్రదీప్, వరుణ్, సింధ , సి.పి.ఐ. నాయకులు సాధనపల్లి సతీష్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





